RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 02 సంచిక: 02 పేజీలు: 12 ఆదివారం 08 జూన్ 2025

## మహారాష్ట్ర ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అసాధారణ విజయం సాధించేందుకు 'మ్యాచ్ ఫిక్సింగ్' వ్యూహాన్ని బీజేపీ అనుసరించిందని ఆరోపించారు.బీహార్‌లోనూ మ్యాచ్ ఫిక్సింగ్ పునరావృతం కానుందని అన్నారు.ఏదిఏమైనా బీజేపీ ఓడిపోతుంది' అని రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదకగా పోస్టు పెట్టారు. త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మ్యాచ్ ఫిక్సింగ్ పునరావృతమయ్యే అవకాశం ఉందని రాహుల్ అన్నారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఎన్నికలనేవి ప్రజాస్వామ్యాన్ని విషపూరితం చేస్తాయని అన్నారు.



## కాళేశ్వరంపై జరుగుతుందంతా దుష్ప్రచారమే



ప్రజా గొంతుక డెస్క్ రాజకీయంగా ఎదుర్కోలేక కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారాలు చేసి తమపై నిందలు మోపాలని కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడిగడ్డ ప్రాజెక్ట్‌లు కూలింది రెండు పిల్లర్లేనని, కానీ ఈ ప్రభుత్వం మాత్రం మొత్తం కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలినట్లు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 20.33 లక్షల ఎకరాలకు నీరు అందించామని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ మహారాష్ట్ర అభ్యంతరాలు చెప్పకుండా కూడా చర్చలు జరిపి ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకే మహారాష్ట్రతో చర్చలు జరిపామని చెప్పారు.

## మహిళలను కించపరిస్తే సహించం..



ప్రజా గొంతుక డెస్క్ అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు.మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు.

## సుమోటోగా కమిషన్ ముందుకు వెళ్తా



ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం వివాదంలోకి తనను లాగుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల అబద్దాలు చెప్పారని..సబ్ కమిటీకి కాళేశ్వరానికి సంబంధం లేదని పేర్కొన్నారు. మేడిగడ్డకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని తెలిపారు. ఈటల రాజేందర్ చేసిన ప్రకటన అవాస్తవమని.. కమిషన్ ముందు అబద్దాలు చెప్పాల్సిన అవసరం ఏంటని.. ప్రశ్నించారు. ఈటెల తన వాంగ్మూలాన్ని అనాలోచితంగా ఇచ్చారా లేక ఇవ్వాల్సిన పరిస్థితులు వచ్చాయా అని అడిగారు.తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని పేర్కొన్నారు. తాను సుమోటోగా కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్తానని మంత్రి తెలిపారు.

## కొత్త ఆటో రిక్షాలకు అనుమతి





ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది.రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రేటిరోఫిట్మెంట్ చేసి వాటి ఇంజిన్‌ను ఎలక్ట్రిక్, సీఎన్‌జీ, ఎల్‌పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్‌తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో వైపు ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. 10 వేల కొత్త ఎల్పీజీ, 10 వేల కొత్త సీఎన్‌జీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కాలినడకన వెళ్లే శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్



ప్రజా గొంతుక డెస్క్ తిరుమల శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టు మార్గాన కాలినడకన వెళ్లే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ తెలిపింది. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్ల జారీని నిన్నటి నుంచి ప్రారంభించినట్లు వెల్లడించింది.శ్రీవారి మెట్టు డీడీ టోకెన్లను జారీ చేయడానికి నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని, టీటీడీ ఏర్పాట్లపై భక్తులు కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రవాణా వ్యవస్థ కూడా బాగా ఉందని, బస్ స్టాండ్ కూడా అలిపిరిలోనే ఉందన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 08 జూన్ 2025



# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

హాలియా మున్సిపాలిటీ ఈద్గా నందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం మైనార్టీ సోదరులు(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 07



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ ఈద్గా నందు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇమామ్ సాబ్ అబ్దుల్ వహీద్, ఈద్గా సదర్ బాబొద్దిన్, మస్జీద్ సదర్ అన్వరుద్దిన్, మైనార్టి నాయకులు మాజహర్,నసీర్,లల్లు,ఫక్రుద్దీన్, అజీమ్,మహమూద్, ముతహర్,జహీర్,షకీల్,గౌస్, రషీద్,మరియు,ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్, షేక్ అర్మాన్ మాలిక్, అల్లావుద్దీన్,పసియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు






# కొంపెల్లి గ్రామంలో ఘనంగా బక్రీద్ పండుగ కార్యక్రమం జరుపుకున్న ముస్లిం సోదరులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్:07

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామం లో బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా వద్ద శుభాకాంక్షలు చెప్పుకుంటున్న కొంపెల్లి ముస్లిం సోదరులు ,అమీర్ సాబ్ షేక్ షఫీ ,షేక్ లతీఫ్,షేక్ నజీర్, షేక్ అబ్దుల్ నభి,షేక్ మోహిన్ పాషా,రఫీ, మాజిద్, సలాం, అఫ్రోజ్ ,అనాస్, సాదిక్,రియాజ్, మాజ్,అనీఫ్, మునీర్, మరియు ముస్లిం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల హామీలను అమలు చేయకుంటే

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదు సంగిశెట్టి క్రిస్టఫర్
వలిగొండ జూన్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోర పరాజయం తప్పదని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఇలాగే ఉద్యమకారులను.మోసం చేస్తే ఆ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఆశతో అధికారంలోకి తీసుకువస్తే ఈ ప్రభుత్వం కూడా వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల పూసే.ఎత్తడం లేదని త్యాగాలకు పోరాటాలకు ఉద్యమకారులే పునాదురాలని ఆయన గుర్తు చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు లేకుంటే ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిహెచ్ భాస్కరాచారి నియామకం

ప్రజా గొంతుక జూన్ 7 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణ ప్రాంతాం గాంధీ బజారుకు చెందినచోళ్ళేటి భాస్కరాచారి చాలా సంవత్సరాలుగా స్వర్ణకారుల సంఘం బీసీ సంక్షేమ సంఘం ఉద్యమాలలో బీసీలను చైతన్య పరుస్తూ ఎన్నో ఉద్యమాలు సేవలు మరియు ప్రజా కార్యక్రమాలు చేసినందుకుగాను వారి సేవలను గుర్తించిజాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోళ్ళేటి భాస్కరాచారి ని బీసీ సంక్షేమ సంఘం సామాజికవేత్త రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్యతను తనకు అప్పజెప్పినందుకుగాను చాలా సంతోషదాయకం అని అన్నారు నూతన ఉత్సాహంతో బీసీలను ఐక్యం చేయడానికి చైతన్య పరచడానికి ముందుండి ప్రజాసేవకునిగా ఉంటానని తెలిపారు, ఈ ఎన్నికకు సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# మర్రి చెట్టు తండా గ్రామ రైతుల భూ సమస్యలను పరిష్కరించాలి ఎమ్మార్వో కు వినతి పత్రం


ప్రజా గొంతుక జూన్ 7 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

మర్రిచెట్టు తండా గ్రామ రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో గారికి రైతులతో కలిసి వినతి పత్రాన్ని అం టీవీ చిన మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ భూభారతి చట్టంలో భాగంగా భూ సమస్యల పరిష్కారం కొరకు నేడు దేవరకొండ మండలంలో ని కొండ భీమనపల్లి గ్రామ రైతు వేదికలో ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా మా మర్రి చెట్టు తండా గ్రామ రైతుల యొక్క భూ సమస్యలను పరిష్కరించాలని దేవరకొండ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు, వారు మాట్లాడుతూ గ్రామంలో రైతులు పట్టా కలిగి ఉన్న కొన్ని సర్వే నెంబర్లు ఆన్లైన్ లో కనిపించడం లేదని, కోర్టు డిగ్రీ రికార్డు ద్వారా పట్టా కలిగి ఉన్న రైతుల భూమిని సర్వే చేసి భూ రికార్డు ఆన్లైన్ నందు నమోదు చేసి పట్టా మంజూరు చేయాలని చేయాలని ఎమ్మార్వో వినతి పత్రాన్ని అందించారు వారి వెంట మర్రిచెట్టు తండా గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# అనాదలైన పసిపిల్లలను ఆదుకున్న మాచర్ల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అనాధలైన పసిపిల్లలను ఆదుకున్న కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్.యాదద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో చేనేత కార్మికులైన భార్యాభర్తలిద్దరూ ఆర్థిక ఇబ్బందులకు బలైపోయారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలైన గోశిక నవ్య మరణించారు, భార్య మరణాన్ని తట్టుకోలేక భర్త గోశిక భాస్కర్ కూడా మరణించారు.వారి ఇద్దరు పిల్లలను పరామర్శించి 10,000/-పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన మాచర్ల సంతోష్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎర్రగుంట వెంకటేష్,ఎర్రగుంట నరసింహ,ఏల మురళి, నామని నరేష్,గోశిక ప్రకాష్,వర్కాల రాజు,గుర్రం శ్రీనివాస్,రచ్చ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# దిగ్విజయంగా మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో లింగోజిగూడెంలోని చీకోటి విజయలక్ష్మి గార్డెన్ లో శనివారం రోజు వికసిత భారత్ అమృతకాలం,భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ కార్యాశాల నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆషా జ్యోతిగా మారారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ పహల్గాం లో ఉగ్రవాదులు అభం శుభం తెలియని అమాయకులను బలిగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేసి భారత మహిళల సింధూరానికి రక్షణగా నిలబడ్డ మన జవానులకు వందనాలు సమర్పిస్తున్నాము అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ ,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మల్లేశం,ఆలే చిరంజీవి,పోలోజు శ్రీధర్ బాబు,కట్ట కృష్ణ,వనం ధనంజయ, తడక సురేఖ, నల్ల అంజయ్య,అమృతం దశరథ, గోషిక పురుషోత్తం,కడారి ఐలయ్య,తోకల సాయికుమార్,బుడ్డ సురేష్, గోషిక నీరజ ,పాలెం అశోక్ గౌడ్,నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణు,వంగాల రమాకాంత్,ఊదరి రంగయ్య, గోపన్న గోని లింగస్వామి, ఒరగంటి భాను ప్రకాష్,ఎడ్ల మహేశ్వర్ రెడ్డి,ఎర్రగోని మల్లేశం బంగారు రమేష్ జట్ట కృష్ణవేణి కోయడ శ్యామల,ఎడ్ల జగన్ ,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీను ,ఇటికాల దామోదర్ రెడ్డి, కానుగు శేఖర్, బోల్ల మౌని శ్రీశైలం, హరికృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీక

ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన పట్టణ కేంద్రంలోని ఈద్గా వద్ద బక్రీద్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఈదుల్ అదా నమాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యారు. మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన శుభాకాంక్షలు వేదిక వద్ద ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్,డీఎస్పీ వెంకటేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు ముస్లిం సోదరులకు అలైబలై తీసుకుంటూ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద మీడియాతో మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ ఇస్తుందని ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ గౌరీ శంకర్, సునీత శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం,డిసిసి కార్యదర్శి కాశన్న యాదవ్, పట్టణ అధ్యక్షులు రఘురాం, ఎస్ సెల్ అధ్యక్షులు రాజగోపాల్, నాయకులు మహబూబ్ అలీ,ఖాజా, రఫీ,ఖాదర్,షాపూర్,హుస్సేన్,బషీర్, సుల్తాన్,నవీద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):




ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఏ.ఒ.సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రైతులకు అండగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం..

–అన్ని ధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పించిన కేంద్రం ప్రభుత్వం,
కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లు బోగస్ గ్యారెంటీలు, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గుంతక):



జోగులాంబ గద్వాల జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా జి.వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ప్రకటించిన సందర్భం గా గాంది చౌక్ లో నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు రామంజనేయులు మాట్లాడడం జరిగింది.అయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి ఆపద్బాంధవుడు నరేంద్ర మోడీ అన్నారు. ఎం ఎస్ పి రెట్లను పెంచి ప్రతి సంవత్సరం క్యాబినెట్ సమావేశం లో ఆమోదం తెలిపి రైతులకు మేలుచేస్తున్న రూ అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానని చెప్పి మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అన్ని పంటలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది కిసాన్ సమాన్ నిధి ద్వారా రైతులను నరేంద్ర మోడీ ఆదుకుంటున్నాడని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటి. మండల అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎ.వి రెడ్డప్ప, మాజీ సర్పంచ్ దామ నాగరాజు,దామ వెంకటేష్,రాజశేఖర్, దర్శిల్లి,వీరన్నగౌడ్,బిజెవైఎం అద్యాక్షుడు శివప్రసాద్, నాయికి ప్రబాకర్,బొంతల తిమ్మప్ప,నిమ్మకాయల మున్నెప్ప,కడియాల తిమ్మన్న,చాకలి నాగరాజు,పూజరి శంకరన్న,తాటికుంట నర్శంహులు, చిన్నోనిపల్లి నర్శింహులు గౌడ్,గార్లపాడు విజయ్ బాస్కర్ గౌడ్,రాముడు ,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అమ్రాబాద్ మండలం కేంద్రంలోని ఎం.కే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో అర్హులైన వారికి శు క్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది.ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిరథం సకల జనహితం మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా అందిస్తున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వ పథకాల అమల్లో ఉన్న సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా అర్హులైన వారికి మాత్రమే ఈ పథకం అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుద్యోగ యువత ఉపాధి పొందడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సౌర జల వికాసం పథకం రైతులకు సోలార్ విద్యుత్తు ద్వారా రైతులకు ఉచిత స్పింక్లర్ల పంపిణీ రైతులకు ప్రత్యేక వరమని అలాగే అచ్చంపేట నియోజకవర్గాన్ని సోలార్ విద్యుత్తు ద్వారా రైతులకు ఉచితంగా అందించడమే ప్రధాన లక్ష్యమని అచ్చంపేటను పైలెట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం మన అదృష్టమని పిఎసి మెంబర్, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ సంగప్ప, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అమ్రాబాద్,పదర మండల అధ్యక్షులు,హరి నారాయణ గౌడ్, రామలింగయ్య యాదవ్,పదర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల ఆనంద్, అమ్రాబాద్,పదర,ఎంపీడీవోలు లింగయ్య,వెంకటయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య,మాజీ ఎంపీపీ అవుట శ్రీనివాసులు,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి. చత్రునాయక్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బాల్ లింగం గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు చిన్న చంద్రయ్య, డిసిసి కార్యదర్శి,కోరే రేణయ్య, ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ నాయక్, రాష్ట్ర యువజన నాయకులు,కుందా మల్లికార్జున్, ఉమ్మడి అమ్రాబాద్,పదర యూత్ అధ్యక్షులు,మండలిశివ, వడ్నాల హరికృష్ణ,ఎన్.ఎస్.యూ.ఐ తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్,సీనియర్ అంబనారాయణ, పోలీస్ అధికారులు,ఇతర సీనియర్ నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):

మహిళలు అన్ని రంగాలలో రాణించి పురుషులకు ధీటుగా నిలబడాలని బోయలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.ఓంకార్ అన్నారు. బోయిల గూడెం గ్రామంలో దాదాపు ముప్పై మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ లో శిక్షణ ఇచ్చిన అనంతరం వారికి మంజూరైన ధృవపత్రా లను ఆయన చేతుల మీదుగా అందజే శారు. ఈ సందర్భంగా ఓంకారు మాట్లా డుతూ రాజు కుమార్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేతివృత్తులపై శిక్షణ ఇవ్వడం పట్ల సంస్థ నిర్వాహకు రాలు రత్నకుమారిని అభినందించారు. ఇంకా భవిష్యత్తులో శిక్షణలు కల్పించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు రత్నకుమారి, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన నాయకులు.డిసిసి ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి.
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ డిసిసి ఉపాధ్యక్షులు బోలుసని భీం రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి చెలిమిళ్ళ ఆనందం,జక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,వేపూరి నర్సింలు,అయ్యలగారి కృష్ణయ్య, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ బైరం లక్ష్మి,దంతే మంగమ్మ,గాదె వెంకటేష్,పి.బాలు చెందర్, ఉటువల్లి మహిపాల్,వేపురి రాజు, అంజిలయ్య,లావణ్య, నర్సమ్మ,,తదితరులు పాల్గొన్నారు.




# బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి...

–కరపత్రాలు విడుదల, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక )

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండల పరిధిలోని వెంకట్రాం నగర్ లోని పాఠశాల ఆవరణలో శనివారం బడిఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి అంటూ పాఠశాల హెడ్మాస్టర్ ఈశ్వరయ్య గ్రామస్తులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరయ్య ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ బడి ఈడు పిల్లలు (6 సం నుండి 10 సం"లు) ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా మన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అంటూ ప్రభుత్వ పాఠశాలలో నీ వసతులను ,సౌకర్యాలను గూర్చి మరియు ఉచితంగా అందించే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు తో పాటు మధ్యాహ్న భోజనములో వారానికి మూడుసార్లు గుడ్డు అందిస్తారని, అదేవిధంగా మండల విద్యాధికారి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ,జిల్లా కోఆర్డినేటర్లు నిరంతరం పర్యవేక్షణలో క్వాలిఫైడ్ అయిన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందని, కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలతో విద్యాబోధన ఉంటుందని ,మీ బడి ఈడు పిల్లలను మన ఊరి ప్రభుత్వ బడుల్లో చేర్పించి, మీ గ్రామంలోని ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని ఆయన బడి ఈడు పిల్లల తల్లిదండ్రులకు ఈ సందర్భంగా తెలియజేశారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):



నేడు బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారుఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు పాల్గొని ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరిప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు,రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి,సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఆతుకూరి రెహమాన్,గంజిపేట రాజు ,శ్రీరాములు,ఎండి.మాజ్,ముని,చాకలి శ్రీనివాసులు,రవి,దౌలత్,చిన్న,గోవర్ధన్,పాషా,రైమత్ భాష,ఎండి.పసి,ఎండి.సయ్యద్,పరశురాముడు,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు....

# దళితుల పొలాలకు వెళ్లే నక్ష బాటను కబ్జా చేసుకొని...

–అ దళిత రైతులను వెళ్ళానియ్యకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నా వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం కుర్తిరావుల చెరువు గ్రామంలో 10 మంది దళితుల భూములకు వెళ్లే నక్ష బండ్ల బాటను అదే గ్రామానికి చెందిన సామాజిక వర్గానికి చెందినవ్యక్తిఆక్రమించుకొని ఉద్దేశపూర్వకంగానే దళితులను ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నా వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ అన్నారు.మల్దకల్ తహసీల్దార్ కార్యాలయం నుండి నక్ష బండ్ల బాట కుర్తి రావుల చెరువు నుండి గార్లపాడు, మల్దకల్ వరకు ధ్రువీకరణ పత్రం ఉన్న కూడా బాట వదలకుండా కబ్జా చేసారని బాధితులతో పాటు అక్కడ ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నుండి పర్యవేక్షించారు.మల్దకల్ తాసిల్దార్ తో చరవాణి ద్వారా సమస్యను తెలియ పరచి పరిష్కరించాలని తెలిపారు. దళితులను అనేక రకాలుగా వివక్ష చూపించి పొలానికి బాట కబ్జా చేసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నా వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చొరవ చూపి చర్యలు తీసుకోవాలని అన్నారు.దళితులను గద్వాల ప్రాంతంలో అనేక రకాలుగా వివక్ష చూపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా యంత్రాంగం అందరు దళితుల అభ్యునతి కోసం కృషి చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ అమృత రాజ్, గుర్తు రావల చెరువు దళిత సామజిక వర్గానికి చెందిన బాధితులు దావీదు, సామేలు సుధాకర్ బుజ్జన్న ఏసేపు బాబు జైపాల్ తిమ్మన్న పెద్ద తిమోతి ఆనందం తదితరులు పెద్ద మనుషులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 08 జూన్ 2025



## శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు

-50,000-//వెల రూపాయలు విరాళం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):

రాయచూరు జిల్లా,బూడ్దిపాడు, గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీను బాగుంటా వెంకటేశ్వర స్వామి వారికి 50,000 వేల రూపాయలు దేవాలయం అభివృద్ధి గాను దేవాలయ పెద్దలకు విరాళంఅంద జేయడం జరిగింది. అలాగే గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామం.

## బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా నోముల స్వామిప్రధాన కార్యదర్శి గా ముత్యాల శివకుమార్
భువనగిరి జూన్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ సంఘం అధ్యక్షుడిగా నోముల స్వామి, ఉపాధ్యక్షుడిగా చిప్పలపల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శివ కుమార్, సహాయ కార్యదర్శిలుగా ముత్యాల సాయిలు, చిప్పలపల్లి అంజయ్య, నోముల మల్లేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బాబు జగ్జీవన్ యువజన సంఘం నూతన అధ్యక్షుడు నోముల స్వామి మీడియాతో మాట్లాడుతూ.. నీర్నెముల గ్రామ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ యువజన సంఘం కృషి ఎనలేనిదని అన్నారు. బాబు జగ్జీవన్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజల, సంఘ సభ్యుల సహకారం అందించాలని కోరారు. సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నెముల గ్రామ ప్రజలు, బాబు జగ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలి

ఆకుల ధర్మయ్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులుప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల మున్సిపాలిటీ నూతన కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆకుల ధర్మయ్య మాట్లాడుతూ భూ భారతిలో మున్సిపాలిటీలోని వ్యవసాయ భూములకు ప్రతి సర్వే నెంబర్ సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు,చెరువులు కుంటలు పూడిక తీసి మరమ్మత్తులు చేసి నీటితో నింపేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి రైతుకు రైతు బీమా ఇవ్వాలని, వ్యవసాయదారులకు విత్తనాలు ,ఎరువులు ,సబ్సిడీ మీద అందివ్వాలని కోరారు, భూభారతిలో ప్రతి దరఖాస్తు చేసుకున్న రైతుకు రసీదు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సన్న కారు రైతులకు సబ్సిడీ మీద బోర్లు వేయాలని పాడి పశువులను ఇవ్వాలని డిమాండ్ చేశారు,అనంతరం తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది, నూతన అధ్యక్షులుగా బొడ్డు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల ధర్మయ్య,కోశాధికారిగా పర్ని ధర్మారెడ్డి,ఉపాధ్యక్షులుగా సప్పిడి శ్రీనివాసరెడ్డి, నాయకులు గోశిక కరుణాకర్, అంతటి అశోక్,బోయ యాదయ్య,కృష్ణ,మహేష్, పాండు,ఐలయ్య,చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## భారత దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకువచ్చిన ప్రదాని మోడీ పరిపాలన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల భారతీయ జనతా పార్టీ మండల కార్యశాల 11 సంవత్సరాల మోడీ పరిపాలన వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం కోసం 11 సంవత్సరాల నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన గురించి కార్యకర్తలకు వివరిస్తూ దిన దినాన భారతదేశాన్ని ఉన్నతమైనటువంటి స్థానానికి తీసుకొచ్చినటువంటి పరిపాలనలో భాగంగా గ్రామ గ్రామాన ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలన్నీ వివరిస్తూ ఈరోజు రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ ఎల్లగిరి నందు చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఈ సమావేశ ఇన్చార్జి పిట్టల శ్రీనివాస్,దూడల భిక్షం, రీక్కల సుధాకర్ రెడ్డి,చినుకని మల్లేశం,గడ్డం నరసింహ , మండల ప్రధాన కార్యదర్శులు పద్ధతి శేఖర్ గౌడ్,యాస అశోక్ రెడ్డి,నాటి మల్లేశం గౌడ్ ఉదరి దివ్య పులిగిల్ల శ్రీనివాస్ చారి బర్మ నాగరాణి పగిళ్ల లింగారెడ్డి నునే మాధవి నునే సహదేవ్ అల్మాస్ పేట గౌతమ్ తోకల మహేందర్ రెడ్డి రవీందర్ బద్దం మునుకుంట్ల వెంకటేష్ గౌడ్ ఫకీర్ పారిజాత,ఫకీరు శ్రీనివాస్ రెడ్డి,మొర నాగేష్ పసునగొని శ్రీశైలం,నామనీ నరేష్,బత్తుల కిష్టయ్య,బొంగు వెంకటేశం,తూర్పునూరి దయాకర్,మిరియాల సంతోష్, నందగిరి వెంకటేశం గుడ్, కొంగరి వేణు,గాదె రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీలను పూర్తి చెయ్యండి

– కందుకూరి సోమన్న మాదిగ హనుమకొండ జిల్లా ఇన్చార్జి జూన్ 7 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి, అనుబంధ సంఘాల హన్మకొండ మండల ముఖ్య నాయకుల సమావేశం ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇంచార్జి గంగారపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిందిఈ కారక్రమానికి ముఖ్య అతిథిలుగా హన్మకొండ జిల్లా ఇంచార్జ్ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు కందుకూరి సోమన్న మాదిగ,కో ఇంచార్జ్ ఎమ్మెస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగలు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని పిలుపునిస్తూ ఈ నెల రోజుల పాటు ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణం పూర్తి చేయాలని హనుమకొండ జిల్లాలోని అన్ని మండల మరియు ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటు జరగాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులను 14 మండలాలకు ఇంచార్జ్ కోఇన్చార్జ్లుగా నియమించారు వీరి నేతృత్వంలో గ్రామాలలో మాదిగల సమావేశాలను నిర్వహించి కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రతి గ్రామ గ్రామానికి మేము వస్తామని అన్నారు నూతన కమిటీల ఏర్పాటుతో ఒక సైన్యంల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుతామని అన్నారు ఈ కార్యక్రమంలోఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ మాదిగఎం ఎస్ పి నాయకులు పుట్ట సిధార్థ, కొట్టె సంజీవ్ ద్రావిడ్,కొట్టె అబిలాష్,తదితరులు పాల్గొన్నారు....

## బక్రీద్ పండుగ పురస్కరించుకుని వృద్ధులకు అన్నదానం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్గొండ జిల్లా బ్యూరో: జూన్:07



అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హలియా పట్టణంలో వృద్ధులకు నిస్సహాయులకు ఒకపూట భోజనం అందించటం జరిగింది ఈ సందర్భంగా అమీర్అలీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగం సహనం కరుణకి ప్రతీక ఈ పండుగ పురస్కరించుకుని భక్తి శ్రద్దలతో ఉపవాసం పాటించి ఖుర్బాని ఇస్తారు ఈ పవిత్రమైన రోజు హజ్ యాత్రికుల మైదాని అర్ఫాత్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న అమీర్అలీ ఫౌండేషన్ సభ్యులు గౌస్ బాబ, మాట్లాడుతూ ఆకలి తోఉన్న వృద్ధులకు నిస్సహాయులకు బోజనం అందించి పేదవారి ఆశీస్సులు పొందటం సమాజ సేవలో ఉండే ఆత్మ సంతృప్తి వెలకట్టలేనిది అన్నారు ఈ కార్యక్రమంలో జాని, యాసిన్ , అమీర్అలీ ,మైనుద్దిన్, గౌస్ బాబ , పాల్గొన్నారు

## మంత్రివర్గ విస్తరణలో అచ్చంపేట ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలని ఐఎన్టీయూ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ఐఎన్టీయూ తాలూకా కమిటీ వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా అచ్చంపేట ఐఎన్టీయూ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ, "గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉన్న ప్రజా నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఎన్ని అవకాశాలు వచ్చినా తల్లి ఇందిరాగాంధీ పార్టీ విధానాలకు కట్టుబడి, పేదలకు అండగా నిలిచారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ వంశీకృష్ణ, అచ్చంపేట అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు," అని అన్నారు.ఈ సమావేశంలో టౌన్ ఐఎన్టీయూ అధ్యక్షులు గౌస్ పాషా, మండల ఉపాధ్యక్షులు మౌలానా, రాములు, వెంకటేష్, మహేష్, శ్రీరామ్ నాయక్, రాజు, బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి పదవి కల్పిస్తే, అచ్చంపేట అభివృద్ధికి మరింత ఊతమిస్తుందని అభిప్రాయ పడ్డారు.

## పేద ప్రజలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు వరం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 7 :



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి శివంపేట మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన రూ.7,21,000 విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు అందించిన ఆర్థిక సహాయాన్ని స్వీకరిస్తూ, తమ కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యంగా ఆవుల రాజిరెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ ఆవుల రాజిరెడ్డి,ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించడమే మా లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు అండగా నిలవడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడం నా కర్తవ్యం. ఈ సహాయ కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, చింతల కర్ణాకర్ రెడ్డి, మాధవ రెడ్డి, కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రాజుయాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన కోలన్ హనుమంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి పిఏ నార్లకంటి రాజు యాదవ్ వాళ్ళ అమ్మ శంకరమ్మ గత 9 సంవత్సరాల నుంచి క్యాన్సర్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నారు. శుక్రవారం ఉదయం తెల్లవారుజామున క్యాన్సర్ మహమ్మరీ ఎక్కువ కావడంతో పరమపదించారు. విషయం తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి వెంటనే కుత్బుల్లాపూర్ 131 డివిజన్ ద్వారక నగర్ లో నివాసం ఉంటున్న (పిఏ) రాజు యాదవ్ ఇంటికి వెళ్లి నార్లకంటి శంకరమ్మ కు నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నానని అలాగే ఆ కుటుంబానికి సానుభూతి తెలియజేసి మీకు నేనెప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చి రాజు యాదవ్ కు మనో ధైర్యాన్ని కల్పించారు.

# అవగాహన లేని వ్యాఖ్యలు చేయొద్దు

తప్పుడు ఆరోపణలు చేసే వారిని భయపడేది లేదు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేవారు ప్రజలే తేలుస్తారు తాంౕద్ర విశాల శ్రావణ్ రెడ్డి

షాద్‌నగర్, జూన్ 7(ప్రజా గొంతుక)





కేశంపేట మండలంలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"రాజకీయ అవగాహన లేని కొందరు ప్రతి విషయంలో అవాస్తవాల మీద ఆధారపడి మాట్లాడుతున్నారు. పదేళ్లు ప్రజల్ని మోసం చేసిన వారు, ఇప్పుడే ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్టు నటించడం హాస్యాస్పదం," అని ఎమ్మెల్యే అన్నారు. "ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు నిజంగా కష్టపడ్డారో ప్రజలకు బాగా తెలుసు. కేవలం విమర్శ కోసం విమర్శలు చేసే వారికి భయపడే ప్రసక్తే లేదు," అని స్పష్టం చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం ఇళ్లు ఇస్తుంటే %-% 'మేమే ఇచ్చాం' అన్నట్టు ప్రచారం చేయడం సిగ్గుచేటు. నా నియోజకవర్గంలో ఎవరూ ఇల్లు కోల్పోరు. అవసరమైతే మరో 25 ఇండ్లు కేటాయిస్తా కానీ మాట తప్పను," అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో యువత కోసం క్రీడా పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు తాను అన్ని విధాలా సహకరిస్తానన్నారు. తాంౕద్ర విశాల శ్రావణ్ రెడ్డి స్పందిస్తూ ప్రజలందరి ఎదుట ఉండే నాయకుడిగా శంకర్ మాట్లాడినది వాస్తవమే. గతంలో పదేళ్లపాటు పాలనలో ఉన్నవారు, ఇప్పుడే ఇందిరమ్మ ఇండ్ల కోసం మాట్లాడుతున్నట్టుగా నటించడం సరైంది కాదు. అసలు వాటి మీద తమ హక్కు కూడా లేనివారు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయకూడదు," అని తెలిపారు. "ప్రజలకు ఎవరు నిజంగా పనిచేస్తున్నారో స్పష్టంగా తెలుసు. ఎన్నికల వేళ జ్ఞాపకమొచ్చినవారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు," అని విశాల శ్రావణ్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పటోళ్ల జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండిల రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి తదితరులు.

# సిపిఎం పార్టీ శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యండి

బూర్గు కృష్ణారెడ్డి సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




ఈ నెల 9,10,11 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు . శనివారం రోజున చౌటుప్పల మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూసిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం మండల కమిటీ సభ్యులు ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ శాఖ కార్యదర్శులను యాదగిరిగుట్ట లో జరిగే సిపిఎం జిల్లా క్లాసులను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమానం వైపు తీసుకెళ్తాతుందని, ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని, కాని మన దేశంలోని మతోన్మాద శక్తులు మన రాజ్యాంగం పై దాడులు చేస్తూ, దేశాన్ని అన్ని విధాల ఆదోగతి పాలు చేస్తున్నాయని విమర్శించ్చారు. పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించే విధంగా అనేక అడ్డంకులను అదిగమిస్తూ, పార్టీని భలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కమిటీ సభ్యుల శీరిక సంజీవరెడ్డి పొట్ట శీను అంతటి అశోక్, బోధాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ, మీసాల శీను తదితరులు పాల్గొన్నరు.

# నగేష్ ఆశయ సాధన కోసం కృషి చేయాలిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ). నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం




నగేష్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం గట్టుప్పల మండల కేంద్రంలో నగేష్ నివాసం వద్ద సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగేష్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని వారు కొనియాడారు. కార్మికఉద్యమంలో భవన నిర్మాణ కార్మికులకు, హమాలీ కార్మికులకు, టై అండ్ డై యూనియన్ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి వారికి అండగా నిలిచిన వ్యక్తి నగేష్ అని ఆయన అన్నారు. గట్టుప్పల గ్రామంలో అన్ని రంగాల కార్మికుల కోసం గ్రామపంచాయతీ వర్కర్స్, ఇతర కార్మిక రంగాలలో వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించారని ఆయన అన్నారు. గత 15 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీ సభ్యుడుగా అనేక ఉద్యమాలలో పనిచేశారని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు నిర్వహించాలని, అప్పుడే నగేష్ కు నిజమైన నివాళులు అర్పించడం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, గట్టుపల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఎండి రబ్బాని, అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్, ఖమ్మం రాములు, కర్నాటి వెంకటేశం, పగిళ్ల బిక్షం, ఏర్పుల సైదులు, పెదగాని నరసింహ, ఖమ్మం రాములమ్మ, ముస్కు బుచ్చిరెడ్డి, వడ్డేపల్లి లక్ష్మయ్య, ఈరటి వెంకటయ్య, కర్నాటి యాదయ్య, గుమ్మకొండ యాదిరెడ్డి, నల్లవెల్లి బిక్షం, మొద్దు గాలయ్య, పసుపుల చిన్నయ్య, గుంటోజు విశ్వనాథం, వడ్డేపల్లి లక్ష్మయ్య, హమాలి సంఘం నాయకులు దుబ్బాక శంకర్, బొబ్బల చంద్రయ్య, నగేష్ కుటుంబ సభ్యులు పార్వతమ్మ, కకునూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్

నియోజకవర్గ అభివృద్ధికి ఆయన సేవలు కీలకం బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి విస్తరణలో మంత్రి పదవి కేటాయించాల్సిందిగా బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేసి, ఈ డిమాండ్‌ను ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు వినిపించారు. రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, "డాక్టర్ వంశీకృష్ణ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ప్రతి గ్రామానికి సకాలంలో రోడ్, తాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను తీసుకువెళ్ళారు. ఆయన హెల్త్ క్యాంపులు, విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో విశ్వాసం సంపాదించారు," అని పేర్కొన్నారు. నియోజకవర్గం సమస్యలు %-% ఎమ్మెల్యే చొరవ"అచ్చంపేట నియోజకవర్గంలో పల్లె ప్రాంతాలు ఎక్కువగా ఉండగా, తాగునీటి సమస్య, రోడ్లు, విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయి. స్థానిక ప్రజల ఆకాంక్షలు ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని ఉన్నాయి. ఈ మేరకు డాక్టర్ వంశీకృష్ణ బహుశాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఇప్పటికే పలు గ్రామాల పాలన బాగు చేసే కార్యక్రమాలు చేపట్టినట్లు బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తెలిపారు. మంత్రి పదవి కీలకమని వాదన"అస్సెంబ్లీలో సత్తా చాటిన వంశీకృష్ణకు మంత్రి పదవి లభిస్తే, నియోజకవర్గానికి మరింత నిధులు, ప్రాజెక్టులు రావడం సులభమవుతుంది. ఆయనకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగించవచ్చు," అని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్ర నాయకత్వానికి విజ్ఞప్తిరాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ, అచ్చంపేటకు మంత్రి స్థానం ఇచ్చేలా రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాలని బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగం

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 7/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం నియోజకవర్గంలో వీధి వ్యాపారుల నుండి పెద్ద హొటళ్ల వరకు, నిత్యం తినుబండారాల తయారీకి అవసరమైన గ్యాస్ సిలిండర్లను విరివిగా ఉపయోగిస్తుంటారు. అయితే, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వ్యాపార అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించిన వాణిజ్య సిలిండర్లు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలామంది వ్యాపారులు గృహ వినియోగానికి ఉద్దేశించిన సబ్సిడీ సిలిండర్లనే వాడుతున్నారు. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, ప్రభుత్వంపై, వినియోగదారులపై పడే భారాన్ని పెంచుతోంది. వాణిజ్య సిలిండర్లు ఉన్నా గృహ సిలిండర్ల వైపు మొగ్గు ఎందుకు? వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ధర గృహ వినియోగ సిలిండర్ల కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం గృహ వినియోగదారులకు సబ్సిడీ అందిస్తున్నందున, వారికి తక్కువ ధరకే సిలిండర్లు లభిస్తాయి. ఈ ధర వ్యత్యాసమే వ్యాపారులను గృహ సిలిండర్ల వైపు మళ్లేలా చేస్తోంది. తద్వారా, తమ వ్యాపార ఖర్చులను తగ్గించుకోవచ్చని వారు భావిస్తున్నారు. దుర్వినియోగం వల్ల కలిగే నష్టాలు ప్రభుత్వంపై భారం గృహ వినియోగ సిలిండర్లకు ప్రభుత్వం భారీగా సబ్సిడీ ఇస్తుంది. వ్యాపారులు వీటిని ఉపయోగించడం వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడుతుంది. సాధారణ వినియోగదారులకు కొరత: వ్యాపారులు గృహ సిలిండర్లను పెద్ద మొత్తంలో వినియోగించడం వల్ల, నిజమైన గృహ వినియోగదారులకు సిలిండర్ల లభ్యత తగ్గి, కొరత ఏర్పడే అవకాశం ఉంది. వాణిజ్య అవసరాలకు అనుగుణంగా వాణిజ్య సిలిండర్లను రూపొందిస్తారు. వాటిలో ఎక్కువ ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం ఉంటుంది. గృహ సిలిండర్లను వాణిజ్య స్థాయిలో ఎక్కువ సమయం, ఎక్కువ వేడికి ఉపయోగించడం వల్ల భద్రతాపరమైన ప్రమాదాలు, లీకేజీలు, అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతాయి. గృహ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చట్టవిరుద్ధం. పట్టుబడితే జరిమానాలు, ఇతర చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ దుర్వినియోగాన్ని అరికట్టడానికి అధికారులు తనిఖీలను ముమ్మరం చేయాలి. గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్ల పంపిణీలో మరింత పారదర్శకత పాటించాలి. వ్యాపారులు చట్టబద్ధంగా వాణిజ్య సిలిండర్లనే ఉపయోగించేలా అవగాహన కల్పించాలి. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. కొత్తగూడెం లాంటి పట్టణాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. దీనిపై ప్రజల్లో, ముఖ్యంగా వ్యాపారుల్లో అవగాహన పెంచడం, కఠిన నిఘా ఉంచడం ద్వారా మాత్రమే ఈ దుర్వినియోగాన్ని అరికట్టి, గ్యాస్ వినియోగం సరైన పద్ధతిలో జరిగేలా వినియోగం జరిగేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినిమంత్రివర్గంలోకితీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల బాలరాజు మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో మునుగోడు శాసనసభ్యులు జనహృదయనేత నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో చోటి ఇవ్వాలని తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు మరియు గ్రామ గ్రామాన బోర్లు,విద్యా వైద్య ఆరోగ్య విషయంలో తన వద్దకు వెళ్తే సాయం చేసి పంపించే గుణం మాట ఇస్తే తప్పని వ్యక్తిత్వం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజన్న సొంతం అని అన్నారు.మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లా మొత్తం అభివృద్ధి చేసే సత్తా మా రాజన్నకు ఉందని అన్నారు.

# బక్రీద్ శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



(మాజీ జడ్ పి టీ సి) కో ఆప్టెడ్ సభ్యులు లాల్ మొహమ్మద్. ఖమ్మం జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా లాల్ మహమ్మద్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ అల్లాహ్ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈద్‌బిఅల్‌బిఅదా పండుగ సందర్భంగా సోదర సోదరీమణులు త్యాగం సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అని దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. సేవలకు జీవనంగా దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భం భక్తి భావం విశ్వాసం కరుణ ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి భావంతో జరుపుకుంటారు. బక్రీద్ పండుగను పురసరించుకొని అల్లాహు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

# బడిబాటకార్యక్రమంరెండో రోజు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఎంపీపీ ఎస్ మడిపల్లి ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు హరిజనవాడలోని గడపగడపకు తిరిగి బడిబాట కార్యక్రమాన్ని పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించడం వలన కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ఉచిత పాఠ్య పుస్తకాలు రుచికరమైన మధ్యాహ్న భోజనం, అందమైన యూనిఫామ్ రాగి జావా విశాలమైన ఆటస్థలం కల్చరల్ ఆక్టివిటీ స్ పచ్చని చెట్లతో నిండినటువంటి పాఠశాల పిల్లలకు సరిపడా కనీస సామర్థ్యాలు, లైబ్రరీ బుక్స్ రీడింగ్ మొదలైన ప్రయోజనాలు పొందవచ్చునని ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కరపత్రాలు ద్వారా తెలియజేయడం జరిగింది. ఫైవ్ ప్లస్ ఏజ్ చిల్డ్రన్ వారి ఇళ్లకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి ఆయా ఆధూరి విజయ గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు మరియు వారి సిబ్బందితో మడిపల్లి లో లైబ్రరీ నుండి చెరువు కట్టమీదగా హరిజనవాడ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది.

# భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వివిధ వైద్యశాలలలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత రిత్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు మధిర, అలీ నాగారం ఖమ్మంపాడు కృష్ణాపురం మహాదేవపురం, సిరిపురం, సిద్దినేని గూడెం, గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు 8,49,000 రూపాయల విలువ గల చెక్కులను ఈరోజు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లికర్నాటి రామారావు, ముువ్వా వెంకయ్య బాబు అనుమోలు కృష్ణారావు, నిడమనూరి వంశీకృష్ణ, సంపసాల రామకృష్ణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ పట్టణ డివిజన్ కమిటీ అధ్యక్షులు మాగం ప్రసాద్ బండారు నరసింహారావు, కోట డేవిడ్, తుమ్మల శ్రీనివాస్ కర్నాటి శీను దూదేకుల జానీ మొదలగువారు పాల్గొన్నారు

# ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలి

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో సెయింట్ తెరిసా హై స్కూల్ గురుకుల నూతన భవన ప్రారంభోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో హై స్కూల్ కరస్పాండెంట్ చల్ల యాకోబు రెడ్డి డైరెక్టర్ చల్ల మమత ల ఇరువురిచే హై స్కూల్ గురుకులం ప్రాంగణంలో రావి వేప మొక్కలను నాటించరుఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక విద్యార్థి బర్త్డేలకు కేకులు చాక్లెట్లు మిఠాయిలు పంచకుండా ప్రతి ఒక్క విద్యార్థి బర్త్డే సందర్భంగా మొక్క నాటడం అలవాటు చేసుకోవాలన్నారు నాటిన మొక్క పెరిగి వృక్షంగా ఎదిగినప్పుడు నువ్వు విద్యార్థిగా స్కూల్లో లేకపోయినా ఆ చెట్టు కింద విద్యార్థులు ఆటపాటలతో సేద తీరుతారు చల్లని గాలిని చల్లని వాతావరణాన్ని అందించే చెట్లను నాటుదాం పెంచుదాం హై స్కూల్ గురుకుల కరస్పాండెంట్ చల్ల యాకోబ్ రెడ్డి మమత మాట్లాడుతూ నూతన గురుకుల భవనం ప్రారంభ శుభ సందర్భంలో మొక్కలను తెచ్చి నాటించడం మాకు సంతోషంగా ఉందన్నారుఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని సమ్మెను అభినందించారు

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 07:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహెూత్సవాల్లో భాగంగా కళ్యాణం మరియు బోనాలు కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి,మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, చింతల కర్ణాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ , బండారి నగేష్ , పిల్లి మధు, పెద్దపులి సతీష్ , గుర్రాల బాలేష్ , బాసంపల్లి నరసింహులు , జింక మల్లేష్ , పిల్లి సుధాకర్,తలారి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న..

-ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో సోమనాద్రి అన్న కూతురు రిసెప్షన్ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్, మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు,చిన్న రాముడు, గోపాల్లు పాల్గొన్నారు.





# బక్రీద్ సందర్భంగా ఈద్గవద్దప్రత్యేకప్రార్థనలు

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహాబుద్దీన్ ఖాన్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

బక్రీద్ పండుగ సందర్భంగా.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల పెద్దపులి నాగారం గ్రామంలో.. ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాహబుద్దీన్ ఖాన్ పాల్గొని గ్రామ ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్యాగానికి ప్రత్యేకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన మతాల మధ్య ఐక్యత బక్రీద్ పర్వదినా ఈద్ ముబారక్ కార్యక్రమాన్ని కృతుంగ బ్లాంకెట్ హాల్ ఆత్మీయ పలకరింపులతో, శాంతి సౌభ్రాతృత్వాల కలయికతో పులకరించి పోయింది. అన్ని వర్గాల సోదరుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కేవలం సంబరాలకే పరిమితం కాలేదు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య ఐక్యత ఎంత గొప్పగా ఉంటుందో చాటి చెప్పింది. మానవతా విలువలను మరింత పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. శాంతి, ఐక్యత, మానవతా విలువలను , ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ముబారక్ లాంటి కార్యక్రమాలు ఎంతో సఖ్యతను స్నేహాన్ని పెంచుతాయని ఆయన అన్నారు..

# గౌడ సంఘం ఆధ్వర్యంలో బండారి గంగాధర్ దంపతులకు ఘన సన్మానం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 07 :



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా స్టీల్ ను అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ దంపతులకు గౌడ సంఘం తరఫున ఘనంగా శాలువాతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.వారికి వారి కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా గౌడ సంఘం సభ్యులు కోరుకోవడం జరిగింది. బండారి గంగాధర్ దంపతులు మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు ముందుంటానని చెప్పడం జరిగింది.

# గంటల వ్యవధిలోని కేసు చేదించిన గద్వాల పోలీసులు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక):




గద్వాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో పార్కింగ్ చేసిన లారీని గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు అయితే బాధితుడు సాదిక్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న ఎస్సై కళ్యాన్ కుమార్ విచారణ చేపట్టారు. అయితే ఎత్తుకెళ్లిన లారీని సాంకేతిక విభాగ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశీలించారు. అయితే వనపర్తి పెబ్బేర్ బిజినపల్లి నాగర్ కర్నూల్ బాల్నగర్ మీదుగా లారీ వెళ్తున్నట్లు గుర్తించారు. దాదాపు 8 గంటల వ్యవధిలోనే బాల్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద లారీని గుర్తించారు. దీంతో లారీని పోలీసులు స్వాధీనం చేసుకొని గద్వాల స్టేషన్ కు తరలించారు లారీ విలువ 10 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు కేసు చేదనలో సాంకేత విభాగ సిబ్బంది చంద్రయ్య, కిరణ్, రాజు యాదవ్ లు కృషి అభినందనీయ మన్నారు. స్వాధీనం చేసుకున్న లారీని బాధితులకు ఇవ్వనున్నట్లు ఎస్సై తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం.

పాల్గొన్న జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్.
మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 07:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా శనివారం రోజున కళ్యాణం మరియు బోనాలు కార్యక్రమం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ , శివ్వంపేట మండల బిజెపి అధ్యక్షుడు పెద్దపులి రవి , నాయకులు నారాయణ రెడ్డి , జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి , మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్ , బిజెపి గ్రామ కమిటీ శ్రీనివాస్ గౌడ్,బిజెపి నాయకులు శ్రీధర్ గౌడ్, నర్సింలు మరియు గౌడ సంఘం సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి అబ్దుల్ కలాం

ప్రజా గొంతుక జూన్ 7 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు
దేవరకొండ జిల్లా నల్గొండ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ బి.సి మైనార్టీ సెల్ చైర్మన్ గా ఎండి అబ్దుల్ కలాం నియామకం దేవరకొండ మండలం , షాకెల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్దుల్ కలాం గత 20 సంవత్సరాల బీసీ ఉద్యమాలు,ప్రజా ఉద్యమాలు నిస్వార్థంతో సేవలందించినందుకు గుర్తించి దేవరకొండ నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సెల్ చైర్మన్ గా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్యత నాకు ఇచ్చినందుకు నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీ ,ముస్లిం మైనార్టీలను ఐక్యం చేసి, బిసి ఉద్యమాల్లో పాల్గొంటూ ప్రజలకు చేరువై సేవలు అందిస్తారని తెలిపారు నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుడి పార్థివ

### దేహానికి నివాళులర్పించిన దేప భాస్కర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు గొరెంకల యాదయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతిని తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు%ూ%టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరికొండ జగన్ బొక్క భూపాల్ రెడ్డి, ఎండీ అఫ్జల్,కత్తుల వెంకటేష్, ఢిల్లీ కృష్ణ ,సుధాకర్ రజినీకాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు

## బక్రీద్ సందర్భంగా ముస్లింల సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన...


జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా. కౌసర్ బేగ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గద్వాల 20 వ వార్డు,
-నేడు ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు సంస్కృతిక సంప్రదాయాలతో జరుపుకున్నారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక):

నేడు బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల పట్టణంలోని ముస్లింల సోదరీ సోదరీమణులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏడాదికి ఒక దినం ఈ పండగ జరుపుకుంటున్నారు అనిఆయనతెలియపరిచారు.సంస్కృతిసంప్రదాయాలతో పాటు ప్రత్యేక ప్రార్థనలు ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు మరియు మానవత్వంతో ముస్లిం సోదరులు అలింగనం ప్రతి ఒకరితో చేసుకొనే బక్రీద్ పండుగ అన్నారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు అన్న సోదరా భావంతో మెలగాలని అల్లా అని గుర్తు చేస్తూ...ఈ బక్రీద్ పండగా సందర్భంగా ఆయన త్యాగనిరతికి ప్రతీక గా.. జరుపుకునే పండుగ బక్రీద్ అని ఆయన అన్నారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరిప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుం దని అన్నారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడ మనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవా లని అన్నారు.అల్లా ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గం ప్రజలు,రైతులకు, సకాలంలో వర్షాలు కురిసి,సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నట్లు తెలిపారు.



## అతిరథ మహారథులకు నాయకులకు ఘన స్వాగతం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 07:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహోత్సవానికి ఉత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైనా మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.ముఖ్య అతిథిగా హాజరైనా నాయకులను డప్పు చప్పుడుతో ఆహ్వానించి వేద పండితులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చన చేసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడం జరిగింది. శనివారం రోజున రేణుక ఎల్లమ్మ కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు కాంగ్రెస్ నాయకుడు ప్రముఖ సంఘ సేవకులు బండారి సంతోష గంగాధర్ దంపతులకు గౌడ సంఘం తరపున వారి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. వచ్చినటువంటి ముఖ్య అతిథులకు గౌడ సంఘం తరపున గౌరవంగా శాలువాతో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహిపాల్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకుడు పెద్దలు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టిన...

-బిజ్వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 7 (ప్రజా గొంతుక):

శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేష్ వారి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఇంటింటా మన ఊరు మనబడి,ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ను చేపట్టారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జి.మహేష్, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ.... ప్రభుత్వ బడులలో తమ పిల్లలను అడ్మిషన్ చేయించాలని, ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందించేందుకు అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని, పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత గల భోజనం లభిస్తుందని,ఈ విద్యార్థులకు ఉచితంగా బట్టలు,నోట్ బుక్ లు,పెన్నులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కాబట్టి విద్యార్థులు కానీ తల్లిదండ్రులు కానీ చక్కటి అవకాశం వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,విజయ్ భాస్కర్,కృష్ణ కుమారి,సతీష్ చంద్ర,శివ ప్రసాద్,జి.కృష్ణయ్య,జి.ప్రతాప్ రెడ్డి,ప్రసన్న కుమార్,యి.గణేష్,జూనియర్ అసిస్టెంట్ మూర్తి,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

పోలీస్ కమిషనర్......ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హొటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హొటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదుచేయగా క్రైమ్ నెంబరు 102/2025 %ఖ/ం 329(4), 296(ఎ), 79, 189 (2) తీ/ష 190 దీచీూ% కేసు నమోదు చేసి అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు తన అనుచరులతో మరల హొటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హొటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హొటల్ నడవనివ్వనని హొటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హొటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు ఏరాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు ఏ రాము మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు %జతీ.అశీ-103/2025 ఖ1ం 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 దీచీూ%. సెక్షన్ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు. పి ఆర్ వో

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 08 జూన్ 2025

# బక్రీద్ పండగ సందర్భంగా ముస్లింసోదరులకుశుభాకాంక్షలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 07:



బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా రైతు సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు అక్కమల్ల మైసయ్య యాదవ్. మండల కేంద్రమైన శివంపేటలోని గూడూరు ఈద్గా వద్దకు చేరుకొని చిన్న పెద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 7 :



త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం సందర్భంగా శివంపేట మండల ముస్లిం సోదరులు ఘనంగా పండుగను నిర్వహించుకున్నారు. మతపెద్ద సమక్షంలో స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్ మాట్లాడుతూ తమకు ఉన్నదాంట్లో నిరుపేదలకు దానం చేయాలని సంకల్పంతో బక్రీద్ పండుగను జరుపుకుంటామన్నారు. మేక పొటేలు వద్ద చేసి బంధువులకు, నిరుపేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజల కష్టాలు తొలగిపోవాలని అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి. సాగు భూమిలే కావాలా సబితా ఇంద్రారెడ్డి

ప్రభుత్వ గోశాల ఏర్పాటుకు సాగు భూములను స్వాధీనం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మహేశ్వరం నియోజకవర్గంలో... మహేశ్వరం లోని కందుకూర్ లో ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికె పల్లి, వరుస గతంలో చోటు చేసుకుంటున్నాయి రైతులకు అండగా నేనుంటాను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి మహేశ్వరంఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధి మొయినాబాద్ మున్సిపాలిటీ లో ఎనికెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటుకు స్వాధీనం చేసుకుంటున్నందుకు నిరసనగా " పేద రైతులకు మద్దతుగా" భూమిని కోల్పోయిన పేద రైతులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులతో సందర్శించి బాధిత రైతులకు భరోసా కల్పించిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు . పి. సబితా ఇంద్రారెడ్డి . ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి రైతులతో కలిసి నలుమూల పంటపొలాలను పరిశీలించి వారి నుంచి పూర్తి వివరాలు తెలుసుకొని భూమి కోల్పోతున్న రైతులకు భరోసగా ప్రభుత్వంపై భూ పోరాటం చేద్దామని హామీ ఇవ్వడం జరిగినది..ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో,.. ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని చెప్పడం జరిగినది,. ఈ విషయంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ 1998 వరకు ఆ భూమి వాళ్ల పేరు మీద ఉన్నది, వాళ్ళు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు, ఆ భూమి వాళ్ళ అధీనంలో ఉన్నది వాళ్ళకి హక్కులు ఉన్నాయి కదా 70 ఏళ్ల నుంచి వాళ్ళు సాగు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకి ఆ భూమి హక్కు ఉన్నది అని తెలిపారు.. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు,..రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు . ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టప్రకారం చేయాలని కోరుతూ, మొయినాబాదులో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని తెలిపారు.. మరియు ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి గారితో మాట్లాడుతాను,.. అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు. ఏ నాయకుడైనా పిలిచి సమోసాలు నీళ్లు చాయి ఇచ్చి సల్లగా చేస్తే చల్ల కావద్దు గట్టిగా ఉండండి మీకు అండగా మేమున్నాము మా బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు.. ఈ కార్యక్రమంలో వేలాదిగా భూమి కోల్పోయిన రైతులు వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





బక్రీద్ పండుగ సందర్భంగా చౌటుప్పల్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగనం చేసుకొని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అని,దైవాజ్ఞను అనుసరించి సమాజ హితం కోరి ప్రతిమానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని మత పెద్దలు తెలియజేశారు.తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.అల్లా ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి,రైతులు, ప్రజలు,ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో మంచిగా ఉండాలని అల్లాను ప్రార్థించారు.

# నల్లవారిపల్లిలో ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులకు భూమి పూజ

పేదల నివాస కలను నిజం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ప్రజా గొంతుక/నల్లవారిపల్లి గ్రామంలో



పేదల అభివృద్ధికి మరో దిశగా కీలక అడుగు పడింది. కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారి సహకారంతో మంజూరు అయిన ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులు శనివారం సంప్రదాయబద్ధంగా ముగ్గు వేసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో హర్షాతిరేకాలను రేకెత్తించింది.కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తెలుగమల్ల సంపత్ కుమార్,పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కేత మల్ల పెద్దయ్య, గ్రామ సెక్రటరీ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లగామల్ల మల్లయ్య, గజ్జ కృష్ణయ్య, గొరిగే మల్లయ్య, బాలగోని వెంకటయ్యలు పాల్గొన్నారు.ఇంటింటా అభివృద్ధి, ప్రతి పేద కుటుంబానికి గృహం అనే లక్ష్యంతో ప్రభుత్వ చర్యలు కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. నిర్మాణాల్లో నాణ్యత, వేగం మెరుగ్గా ఉండేలా స్థానిక ప్రజాప్రతినిధులు సూచనలు చేశారు.గ్రామ ప్రజలు ఈ ఇంటి నిర్మాణ కార్యక్రమం పేదలకు ఆదరణ కలిగిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

# త్యాగానికి,సహనానికి ప్రతీక బక్రీద్ పండగ

పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ప్రజా గొంతుక,చౌడాపూర్:



మండల కేంద్రంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.అనంతరం ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్.త్యాగబుద్ధిని,నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది.నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు.హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని బక్రీద్ సందర్భంగా కోరుకుంటున్నాను అని పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మతాల మధ్య ఐక్యతే మానవతా విలువల బలం

షాద్‌నగర్‌లో ఈద్ మిలాప్ వేడుక ఘనంగా %-% ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టిడిపి నేతల సందడి

షాద్‌నగర్, జూన్ 7 (ప్రజా గొంతుక):



బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమం మతాల మధ్య ఐక్యతకు ప్రాతినిధ్యం వహించింది. మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి సర్వర్ పాషా ఆధ్వర్యంలో శాంతి%-%సౌభ్రాతృత్వ వాతావరణంలో ఈ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, భీశ్వ కిష్టయ్య, మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి, ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కృతుంగ బ్లాంకెట్ హాల్ వేదికగా సాగిన ఈద్ మిలాప్ వేడుక మతాల మధ్య స్నేహం, సామరస్యాన్ని ప్రతిబింబించింది. అన్ని మతాలకు చెందిన పెద్దలు, యువత, మహిళలు పాల్గొని ఈ వేడుకను సఫలంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మతాల మధ్య ఐక్యత అనేది ఈ యుగానికి అవసరమైన మానవతా బలం. ఈద్ మిలాప్ లాంటి వేడుకలు శాంతిని, స్నేహాన్ని పెంపొందిస్తాయి. మన సమాజ అభివృద్ధికి ఈ విలువలు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.టిడిపి సీనియర్ నేత బక్కని నర్సింలు మాట్లాడుతూ "ఇలాంటి వేడుకలు మతసామరస్యానికి నిదర్శనంగా నిలుస్తాయి. ప్రజాస్వామ్యంలో మత ఐక్యతే బలమైన మూలస్తంభం" అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నాయకుల ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యత, శాంతి, మానవత అనే మూడు సూత్రాలతో ఈద్ మిలాప్ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్ తో ... వెంకటయ్య గౌడ్

మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించండి వెంకటయ్య గౌడ్ చిన్నారులతో అల్లారు ముద్దుగా మాట్లాడిన ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ.... ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగుతున్నాయి ముఖ్యంగా ప్రభుత్వం నియమించినటువంటి ప్రభుత్వ టీచర్లతో విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క నాయకులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివించినట్లయితే... మన పెద్దపులి నాగారం హై స్కూల్ ఎంతో... ముందుకు కొనసాగే అవకాశాలుంటాయి ప్రతి ఒక్క నాయకులు కూడా ప్రైవేటు పాఠశాలలు బందు పెట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివినట్లయితే.. అన్ని విధాలుగా ప్రభుత్వమే అన్ని సహకారాలు అందజేయడం జరుగుతుంది నాయకుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎంతో ఆదర్శ నియంగా మారుతుందని తెలియజేశారు అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ... ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ తో పాటు టీచర్స్ బృందం మరియు ప్రాథమిక పాఠశాల బృందం ఏకమై పెద్దపులి నాగారం గ్రామంలో.. ప్రతి ఇంట్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు ఎక్కడ ఏ స్కూల్లో చదువుతున్నారు విద్యార్థులతో ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది

# స్థానిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్
ప్రజా గొంతుక జూన్ 7 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి:గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల పరిధిలోని వేముకుంట గ్రామంలో గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం కుంటుపడింది గ్రామాలు అభివృద్ధికి నోచుకోక వెలవెల బోతున్నాయని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా గ్రామీణ ప్రాంతాల పరిస్థితి తయారైందన్నారు.వేసవి కాలంలో కొన్ని గ్రామీణ ప్రాంతాలకు మంచి నీటి సౌకర్యం సరిపడక ప్రజలు అనేక మంది ప్రజలు ఎదుర్కొంటున్నారు.ప్రజా సమస్యలు పరిష్కారమైయ్యే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు అనేక సంవత్సరాలు క్రితం పోడు భూములను వ్యవసాయం చేస్తున్న పోడు రైతులకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోడు భూములకు సబ్సిడీపై కరెంట్,బోర్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీ రద్దు చేసి నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వమే గుర్తించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాలకు ఇంకుడు గుంతలు,మరుగు దొడ్లు,సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం వెంటనే చెపట్టాలని డిమాండ్ చేశారు.రైతులకు ఎరువులు,పురుగు మందులు,విత్తనాల పై ప్రభుత్వం సబ్సిడీ పై అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం పరిచి మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పొడియం వెంకటేశ్వర్లు,మాలోతు రావూజా,వూకంటి రవికుమార్,నిమ్మల మధు,పాయం అమల,కుంజా రాంమూర్తి,బుగ్గ వెంకట నర్సమ్మ,గుగులోతు దేవేందర్,బైరు ప్రసాద్,కీసరి వెంకట్రావు,గోపగాని లక్ష్మీ నరసయ్య,మంచాల సారయ్య మరియు సోయం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెమినార్ ను విజయవంతం చేయండి

తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా






ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ జూన్ 07భువనగిరి జిల్లా బీబీనగర్ బ్రహ్మకుమారీస్ సైలెన్స్ రీట్రీట్ కేంద్రంలో జూన్ 8న ఆదివారం "శాంతి, ఐక్యత మరియు విశ్వాసాన్ని ప్రోత్సహించడంలో మీడియా పాత్ర అనే అంశంపై మీడియా సెమినార్" నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి సెమినార్ లో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా కోరారు. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విశిష్ట అతిథిగా టిజేఏ, ఎన్యూజే (ఐ)ఫౌండర్ మాజీ చైర్మన్ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ లు హాజరువుతున్నందున సూర్యపేట జిల్లా నుండి భారీగా టీజేఏ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మరికల్ గ్రామంలో ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు



ప్రజా గొంతుక,చౌడాపూర్:త్యాగానికి,విశ్వాసానికి,మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి,మత,సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండల పరిధిలోని మరికల్ గ్రామం లో ఘనంగా జరుపుకున్నారు.శనివారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు.ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ అనేది త్యాగానికి,సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు.మానవత్వాన్ని,సహాయ సహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్.త్యాగబుద్ధిని,నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పొచ్చు.సేవ స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని బక్రీద్ సందర్భంగా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతిక బక్రీద్ పండుగ, ఈదుగా నందు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన చేసిన ముస్లిం సోదరులు

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 7)పాపన్నపేట మండల వ్యాప్తంగా శనివారం బక్రీద్ పండుగ వేడుక అట్టహాసంగా జరిగింది.కొత్త బట్టలు ధరించారు.మసీద్,ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈసందర్భంగా మత గురువు ఈ పండుగ విశిష్టతను వారికి తెలిపారు.కాగా..ఒకరికొకరు బక్రీద్ పండుగ శు భాకాంక్షలు చెప్పుకున్నారు.

# ముస్లింల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి కృషి



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 07 (ప్రజాగొంతుక) : ముస్లింల అభ్యున్నతికి సీఎం ఏ.రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్, భిక్షపతి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ నందు నిర్వహించిన ప్రార్థనలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సీఎం, రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, సయ్యద్ గౌస్, సయ్యద్ తహెర్, లాలూ పటేల్, ముజీబ్, నుమాన్ బీన్ సయ్యద్, ఎస్ కె యూసుఫ్, సయ్యద్ పాషా, ఎం డి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచిన జిల్లా సందీప్....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండల కేంద్రంలోనీ ఇంద్ర నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ళ సుజాత బాలనర్సయ్య ల కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సామాజిక వేత్త జిల్లా సందీప్ 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.అనంతరం అమ్మాయి కుటుంబసభ్యులు జిల్లా సందీప్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయం అందించిన జిల్లా సందీప్ మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో నుండి పేదలకు తోచిన సహాయం అందించడంలోనే మనసు సంతృప్తి చెందుతుందని ఇక ముందుకూడా నిరుపేదలకు సహాయం అందించి ఆదుకోవడంలో ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కోదూరి మహాత్మా చారి,చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, నల్లగోని బాలకిషన్,ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,చెరుకూరి శ్రీనివాస్,కురాకుల రవి, సిరిపాటి రామదాసు,నీల రమేష్, ఆవదూత శ్రీనివాస్,గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ,చింతల కరుణాకర్,బొట్టు సుధాకర్,సందేల రాము,మహిళా నాయకురాలు వేణు వందన,కళ్యాణ్ రామ్,హరి బాబు,పరిధి శ్రీనివాస్,యువ నాయకులు అఖిల్ మాల,మోహన్ గౌడ్,సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు...



# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ల బాల నరసయ్య,సుజాత కూతురు వివాహానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటివిద్యనాథ్ అందించారు. ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కోదూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, బాలకిషన్ గౌడ్, వేముల బాలరాజు, పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు సిరిపాటి రామదాస్, దాచేపల్లి రాజయ్య, అవధూత శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ వేడుకలు

ప్రజా గొంతుక,చౌడాపూర్:త్యాగానికి,విశ్వాసానికి,మానవతా విలువలకు ప్రాతినిధ్యం వహించి,మత,సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు.మండల పరిధిలో లోని వివిధగ్రామాల్లో శనివారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు.ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి,సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు.మానవత్వాన్ని,సహాయ సహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.అల్లాహ్ దయ,కరుణ,ఆశీస్సులు మీపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడంలో ముందుంట

చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్నల్లనాగుల శ్వేత వెంకన్న



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం నిరుపేదలను ఆదుకోవడంలో తాను ముందుంటానని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు బచ్చన్నపేట మండల కేంద్రంలోనీ ఇంద్ర నగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ళ సుజాత బాలనర్సయ్య ల కుమార్తె భవాని వివాహానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అనంతరం అమ్మాయి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కోదూరి మహాత్మా చారి, మండల జనరల్ సెక్రెటరీ అల్వాలఎల్లయ్య, నల్లగోని బాలకిషన్ ,జిల్లా సందీప్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్,ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు,చెరుకూరి శ్రీనివాస్,కురాకుల రవి, సిరిపాటి రామదాసు,నీల రమేష్,ఆవధుల శ్రీనివాస్,గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ,చింతల కరుణాకర్,బొట్టు సుధాకర్,సందేల రాము,మహిళా నాయకురాలు వేణు వందన,కళ్యాణ్ రామ్,హరి బాబు,పరిధి శ్రీనివాస్,యువ నాయకులు అఖిల్ మాల ,మోహన్ గౌడ్,సమ్మేశ్వర్, తదితరులు పాల్గొన్నారు...